# అభివృద్ధి విషయంలో తెలంగాణ ప్రభుత్వ ప్రాధాన్యతలు బాగున్నాయి

-ప్రపంచ బ్యాంకు ప్రతినిధి బృందం


తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

ప్రజా స్వేచ్ఛ

అభివృద్ధి విషయంలో తెలంగాణ ప్రభుత్వ ప్రాధాన్యతలు బాగున్నాయని ప్రపంచ బ్యాంకు ప్రతినిధి బృందం ప్రశంసించింది. సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో ప్రపంచబ్యాంకు దక్షిణాసియా ప్రాంత ఉపాధ్యక్షుడు మార్టిన్ రైజర్ గారి నేతృత్వంలోని బృందం భేటీ అయింది. ముఖ్యమంత్రి గారు గత నెలలో అమెరికా పర్యటనలో భాగంగా ప్రపంచబ్యాంక్ అధ్యక్షుడు అజయ్ బంగాతో సమావేశం కాగా, తదుపరి చర్చల కోసం మార్టిన్ రైజర్ గారి బృందం హైదరాబాద్ వచ్చింది. ఈ సందర్భంగా పట్టణ మౌలిక వసతుల అభివృద్ధి, విద్యా, వైద్య, సాగు నీటి రంగాలను తమ ప్రభుత్వ ప్రాధాన్యాలుగా పెట్టుకున్నామని ముఖ్యమంత్రి గారు వివరించారు. ఆయా ఆయా రంగాల్లో చేపట్టిన ప్రాజెక్టులకు ఆర్థిక సహకారం అందించాలని కోరారు. విద్యా, వైద్య రంగాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దార్శనికత బాగుందని, భవిష్యత్ అవసరాలకు అనుగుణమైన నిర్ణయాలు తీసుకుంటున్నారని మార్టిన్ రైజర్ గారు ప్రశంసించారు. ప్రపంచ బ్యాంకు ఏ రంగాలను ప్రాధాన్య అంశాలుగా ఎంచుకుందో అవే తెలంగాణ ప్రభుత్వ ప్రాధాన్య అంశాలుగా ఉన్నాయని అన్నారు. తెలంగాణ ప్రభుత్వానికి సహకరించేందుకు తాము ఆసక్తిగా ఉన్నామని తెలిపారు. సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి గారు, పలు విభాగాల ఉన్నతాధికారులు, వరల్డ్ బ్యాంక్ కంట్రీ ఆపరేషన్ హెడ్ పాల్ ప్రోసీ గారు, అర్బన్ ఇన్‌ఫ్రా, ప్రాజెక్ట్ లీడ్ నటాలియా కే గారు, డిజిటల్ డెవలప్‌మెంట్ సీనియర్ స్పెషలిస్ట్ మహిమాపత్ రే గారు, ఇతర ముఖ్యులు

## ప్రజావాణి ఫిర్యాదు



ప్రజా స్వేచ్ఛ వెల్దండ సెప్టెంబర్ 23

ప్రతి సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వెల్దండ మండల కేంద్రంలోనీ ఆర్టీసీ బస్టాండ్ లోని మూత్రశాలలను వెంటనే మహిళా కు అందుబాటులోకి తేవాలని వెల్దండ మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు జంగిలి యాదగిరి ప్రజావాణి ద్వారా ఎమ్మార్వో కి ఫిర్యాదు చేయడం జరిగింది. దీనిలో భాగంగా మాట్లాడుతూ... చాలా మంది తమ తమ పనుల నిమిత్తం రోజు వారిగా మండలానికి వచ్చే మహిళలు, స్కూల్ , కాలేజ్ విద్యార్థులు, ఉపాధ్యాయులు,ప్రభుత్వ కార్యాలయాలో పని చేసే మహిళా ఉద్యోగులు మూత్రశాలలు అందుబాటులో లేక చాలా అంటే చాలా ఇబ్బంది పడుతున్నారు కావున మహిళల యొక్క సమస్యను అర్థం చేసుకొని దానికి సంబంధించిన సంబంధిత అధికారులు వెంటనే మూత్రశాలలను అందుబాటులోకి తెచ్చి సమస్యను పరిష్కారం చేయాలనీ కోరారు.

## అధిక వర్షాల దృష్ట్యా, విద్యుత్ ప్రమాదాలకు గురికాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు

**-విద్యుత్ అత్యవసర పరిస్థితి సమాచారం కోసం టోల్ ఫ్రీ నంబర్ 1912 కు కాల్ చేయండి.**

ప్రజా స్వేచ్ఛ


తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

1. కరెంట్ స్థంబాలను ముట్టుకోరాదు.
2. కరెంటు లైన్ క్రింద నిలబడటం, నడవటం, సెల్ ఫోన్ మాట్లాడటం చేయ కూడదు.
3. విద్యుత్ లైన్ కు తగులుచున్న చెట్లను ముట్టుకోరాదు, విషయం సంబదిత అధికార్లకు తెలియ చేయాలి
4. తడి చేతులతో ఇంట్లో ఉన్న స్విచ్ బోర్డులను, ఎఫ్ యం రేడియోను ముట్టుకోరాదు.
5. ఇంటి పైకెక్కి కరెంటు తీగల సమీపానికి వెల్లవద్దు.
6. గాలికి ఎగిరి తీగలపై పడిన చెట్లకొమ్మలను, దుస్తులను కర్రలతో, లోహరాడ్లతో కాని తీయవద్దు, సిబ్బందికి తెలియ చేయండి
7. చిన్న పిల్లలను కరెంటు వస్తువుల వద్దకు రాకుండా చూసుకోవాలి.
8. ఉతికిన బట్టలు ఇనుప తీగలపై వేయకూడదు.
9. తెగిపడి వున్న విద్యుత్ తీగల, వైర్ల సమీపానికి వెల్ల కూడదు, ముట్టుకోరాదు. సంబందించిన అధికార్లకు తెలియచేయాలి.
10. ఇంట్లో ఉన్న వాటర్ హీటర్, రైస్ కుక్కర్ యొక్క స్విచ్ ఆఫ్ చేసి ప్లగ్ తీసిన తర్వాతనే ముట్టవలెను.
11. ఉరుములు మెరుపులతో వర్షం పడేటప్పుడు “డిష్ “ కనెక్షన్ తీసివేయవలెను.
12. ఇంట్లోకి వచ్చే సర్వీస్ వైర్ ఏమైన డ్యామేజ్ అయినచో సంబంధించిన అధికారి దృష్టి13. ప్రతి కరెంటు వస్తువుకు “ఎర్త్ వైర్” తప్పనిసరిగా ఉండాలి.
14. రైతులు బావుల వద్ద తడిసిన చేతితో స్టార్టరును తాకవద్దు.
15. గాలి వల్ల విద్యుత్ లైను తీగలు తెగిపడటం, పోల్లు పడి పోయే అవకాశం వుంటుంది. సంబందిత అధికారులకు తెలియ చేయాలి. అటువైపు వెల్లడం కానీ, పశువులను మేపడం కోసం కానీ పంప వద్దు,
16. విద్యుత్ లైన్ల మీద చెట్ల కొమ్మలు పడినా, గాలికి ఎగిరి వచ్చిన దుస్తులు, ప్లాస్టిక్ కవర్లు, ఫ్లెక్సీలు పడితే, పెద్ద శబ్దంతో కరెంటు పోయినా, స్పార్క్స్(నిప్పు రవ్వలు) వస్తున్నా, సంబందిత అధికారులకు తెలియచేస్తే, కరెంటు పునరుద్ధరణ సులభం అవుతుంది.

# హలో బిసి 25 న చలో హైదరాబాద్ !

-కుల గణన మార్చ్ లో పాల్గొందాం !!




తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

ప్రజా స్వేచ్ఛ

బిసి కులాల ఉద్యమ పోరాట సంఘం కరీంనగర్ జోన్ కన్వీనర్ కే ఏ నరసింహులు గారు మాట్లాడుతూ ! స్థానిక సంస్థలైన గ్రామ పంచాయతీలు ఎంపీటీసీ జెడ్పిటిసి మునిసిపాలిటీల్లో జరగనున్న ఎన్నికలలో బీసీ కులాల వారికి 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ గత రెండు మూడు సంవత్సరాలుగా ఉద్యమం చేస్తూ రావడం జరుగుతున్నది. కుల గణన కోసం గల్లీ నుండి ఢిల్లీ వరకు బీ సీ సంఘాలుగా పోరాటాలు చేస్తూ వస్తున్నాం. మరోవైపు కోర్టు ద్వారా కూడా 2019లో తెలంగాణ హైకోర్టులో రిట్ పిటిషన్ వేయగా మొన్న ఇటీవల 10 సెప్టెంబర్ 2024 న కుల గణన చేపట్టిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు వారు కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించడం జరిగింది. కానీ రాష్ట్ర ప్రభుత్వం అధినాయకులు తప్పుడు మార్గాలు వెతుక్కుంటూ కులగణన జరగకుండానే ఎన్నికలు నిర్వహించడానికి తంటాలు పడుతున్నారు. ఇది నిరోధించటానికి మనము 42 శాతం రిజర్వేషన్లు సాధించేవరకు నిరాటంకముగా పోరాటం చేయవలసిన అవసరం ఉన్నది. కావున 25వ తేదీన “కులగణన మార్చ్” అనే కార్యక్రమాన్ని విజయవంతం చేయటానికి అన్ని జిల్లాల నుండి అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల నుండి హైదరాబాద్ పరిసర మండలాల నుండి బిసి అన్ని కులాల వారు హాజరై విజయవంతం చేయవలసిందిగా నరసింహులు గారు కోరినారు. ఈ కార్యక్రమంలో బీసి కులాల ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కోడూరి చంద్రయ్య గారు, కో కన్వీనర్లు కడార్ల నరసయ్య గారు, మూల భాస్కర్ గౌడ్ గారు, బీసీ కేయుపిఎస్ మంచిర్యాల జిల్లా కన్వీనర్ ఆడేపు లక్ష్మీనారాయణ, గారు కో కన్వీనర్ బాలసాని శ్రీనివాస్ గౌడ్ గారు, మున్నూరు కాపు పొనకల్ పట్టణ సంఘం ఉపాధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ గారు, జన్నారం మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు దండవేణి శ్రీధర్ గారు మంచిర్యాల డివిజన్ మోకు దెబ్బ అధ్యక్షులు ఒల్లాల నరస గౌడ్ గారు, గౌడ సంఘం యువ నాయకుడు ఎరుకల రమేష్ గౌడ్ గారు, జన్నారం మండలం బిసి సంఘం కార్యదర్శి మామిడి విజయ్ గారు

## నియామకాలను అతి త్వరగా జరిపించాలి

ప్రజా స్వేచ్ఛ

తేది 24/09/2024 నాడు టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారిని టీపీసీసీ లా, హ్యూమన్ రైట్స్ మరియు ఆర్టీఐ డిపార్ట్మెంట్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ గారి ఆధ్వర్యంలో టీపీసీసీ లా, హ్యూమన్ రైట్స్ మరియు ఆర్టీఐ డిపార్ట్మెంట్ సభ్యులందరు కలసి హైకోర్టులో జరిగే స్టాండింగ్ కౌన్సిల్స్ నియామకాలలో మరియు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా కోర్టులలో మరియు జూనియర్ కోర్టులలో జరుగు జిపి, ఏజిపి మరియు టెన్యూర్ పి పి నియమాకాలలో టీపీసీసీ లీగల్ సేల్ సభ్యులకు మాత్రమే అవకాశం ఇవ్వాలని అదేవిధంగా అట్టి నియామకాలను అతి త్వరగా జరిపించాలని వినతి పత్రం ఇచ్చుటకు నిర్ణయించడం అయినది. కావున అధిక సంఖ్యలో టిపిసిసి లీగల్ సెల్ సభ్యులు తేది 24/09/2024, మంగళవారం నాడు మధ్యాహ్నం 02.00 గంటలకు గాంధీ భవన్ కు తరలి రావలసినదిగా మనవి. ఇట్లు టీపీసీసీ లా, హ్యూమన్ రైట్స్ మరియు ఆర్టీఐ డిపార్ట్మెంట్

## వారానికి రెండుసార్లు గాంధీ భవన్‌కు మంత్రులు..


TELANGANA PRADESH CONGRESS COMMITTEE
Gandhi Bhavan, Nampally, Hyderabad 500001

B. MAHESH KUMAR GOUD M.L.C.
President

23rd September 2024

Honorable Council of Ministers of Telangana will visit PCC Headquarters Gandhi Bhavan, Hyderabad, as per the following schedule at 11 AM on Wednesdays and Fridays for about three hours to address the grievances of the party cadre and public which will pay a way to the democratic norms.

| S.No. | Date | Name of the Hon'ble Minister |
|---|---|---|
| 1 | Wednesday, 25th September 2024 | Shri Damodar C. Rajanarasimha |
| 2 | Friday, 27th September 2024 | Shri D. Sridhar Babu |
| 3 | Wednesday, 2nd October 2024 | Gandhi Jayanthi (No ministers' visit) |
| 4 | Friday, 4th October 2024 | Shri N. Uttam Kumar Reddy |
| 5 | Wednesday, 9th October 2024 | Shri Ponnam Prabhakar |
| 6 | Friday, 11th October 2024 | Smt. D. Anasuya Seethakka |
| 7 | Wednesday, 16th October 2024 | Shri Komatireddy Venkat Reddy |
| 8 | Friday, 18th October 2024 | Smt. Konda Surekha |
| 9 | Wednesday, 23rd October 2024 | Shri Ponguleti Srinivas Reddy |
| 10 | Friday, 25th October 2024 | Shri Jupally Krishna Rao |
| 11 | Wednesday, 30th October 2024 | Shri Tummala Nageswara Rao |

(B. Mahesh Kumar Goud, MLC)
President


తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

ప్రజా స్వేచ్ఛ“

హైదరాబాద్: ప్రజా సమస్యలు తీర్చేందుకు, కాంగ్రెస్ శ్రేణులను కలిసేందుకు ఇకపై వారానికి రెండ్రోజులపాటు తెలంగాణ మంత్రులు గాంధీ భవన్‌కు రానున్నారు. ప్రతి బుధ, శుక్రవారాల్లో ఒక్కో మంత్రి చొప్పున గాంధీ భవన్‌కు రానున్నారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ(టీపీసీసీ) అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ దీనిపై కీలక నిర్ణయం తీసుకున్నారు. మంత్రులు.. ప్రజలకు అందుబాటులో ఉండడం, తరచూ పార్టీ కార్యకర్తలు, నాయకులను కలవడం వల్ల పార్టీలో జోష్ పెరిగే అవకాశం ఉందని రాష్ట్ర అధిష్ఠానం భావిస్తోంది. ఈ మేరకు నిర్ణయం తీసుకుని అమలు చేస్తున్నారు. అయితే గాంధీ భవన్‌కు తొలి రోజు(ఈ బుధవారం) ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ రానున్నారు. ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకూ మూడు గంటలపాటు ఆయన ప్రజలు, కార్యకర్తలకు అందుబాటులో ఉండనున్నారు. ఇకపై ప్రతి బుధ, శుక్రవారాల్లోనూ మంత్రులు ఇదే సమయంలో అందుబాటులో ఉండనున్నారు. పార్టీ శ్రేణులు, ప్రజలతో ముఖాముఖి నిర్వహించనున్నారు. తరచూ పార్టీ నాయకులు, కార్యకర్తలను కలవడం వల్ల గ్రామస్థాయి వరకూ పరిస్థితి ఎలా ఉందనే అంశాలు తెలుస్తాయని భావిస్తున్నార

## ప్రసాదం కల్తీ చేసిన వారి ని కఠినంగా శిక్షించాలి






ప్రజా స్వేచ్ఛ వెల్దండ సెప్టెంబర్ 23

శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానం వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదాలను కల్తీ కి పాల్పడిన వ్యక్తులని తక్షణమే శిక్షించాలి అలాగే భారతదేశం అంతట హిందూ మనోభావాలతో ఆడుకున్న వ్యక్తులని వెంటనే శిక్షించాలని హిందూ సంఘాలు వెల్దండ మండల భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నాం అదేవిధంగా స్థానిక ఎమ్మార్వో కి అదేవిధంగా సబ్ ఇన్స్పెక్టర్ పోలీస్ స్టేషన్లో కూడా ఫిర్యాదు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వెల్దండ బిజెపి మండల అధ్యక్షులు యాదగిరి, శ్రీధర్, విష్ణు, రమేష్, రామకృష్ణ, గిల్వయ్య,పాండు చారి,దశరథం, పాండు, వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి, మాస్ రెడ్డి, దేవేందర్ రెడ్డి ,ఆనంద్ ,అనిల్ కుమార్ ,పరమేష్ తదితరులు పాల్గొన్నారు

## రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించండి

-రేషన్ డీలర్ల సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షుడు బచ్చు రాము



ప్రజా స్వేచ్ఛ వనపర్తి సెప్టెంబర్ 23

అపరిష్కృతంగా ఉన్న డీలర్ల సమస్యలను పరిష్కరించాలని వనపర్తి జిల్లా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు బచ్చు రాము కోరారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గాంగ్వార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బచ్చు రాము మాట్లాడుతూ తూకం వేసి బియ్యం పంపేలా చర్యలు తీసుకోవాలని పెండింగ్ లో ఉన్న కమిషన్ ఇప్పించాలని అదనపు కలెక్టర్ కోరినట్లు తెలిపారు డీలర్లకు కనీస వేతనం ఇచ్చేలా ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

